పిల్లలపై ఓ కన్నేయండి


మావల చెరువులో గల్లంతైన వారి కోసం వెతుకుతున్న అధికారులు (ఫైల్)

- ప్రాణాలు తీస్తున్న ఈత సరదా
- ఇటీవల మావల చెరువులో ఇద్దరు విద్యార్థులు మృతి
- కన్నవారికి కడుపుకోత మిగిలిస్తున్న వైనం

ఆదిలాబాద్‌రూరల్: వేసవి వచ్చిందంటే చాలు పిల్లలు సరదా కోసం స్నేహితులతో కలిసి సమీపంలోని వాగులకు, కుంటలకు, చెరువు వద్దకు ఈత కోసం వెళ్తుంటారు. వేసవిలో విద్యార్థులకు పాఠశాలల సెలువులుంటాయి. ఇప్పటికే ఇంటర్మీడియేట్, పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. ఇతర తరగతుల పరీక్షలు సైతం మరి కొద్ది రోజుల్లో పూర్తి కానున్నాయి. పిల్లలు తోటి మిత్రులతో కలిసి వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారు. వారికి ఆయా ప్రాంతాలలోని వాగులు, చెరువులలోని నీటి లోతు తెలియక గల్లంతై ప్రతీ సంవత్సరం మృతి చెందుతున్నారు. తల్లిదండ్రులు, పోషకులు పిల్లలపై ఓ కన్నేసి ఉంటే ప్రమాదాలు జరగకుండా నియంత్రించడానికి ఆస్కారం ఉంటుంది.

ప్రతి ఏటా..

ఆదిలాబాద్ రూరల్, మావల మండలంలో లాండసాంగ్వి, భీంసరి, పొచ్చర, మావల, తదితర ప్రాంతాలలో వాగులు, చెరువులు ఉన్నాయి. అలాగే పలు ప్రాంతాల్లో మొరం కోసం తవ్విన క్వారీలు ఉన్నాయి. అందులో వర్షపు నీరు నిలిచి మడుగుగా మారుతుంటాయి. పిల్లలకు ఆయా ప్రాంతాలలోని వాగులలోని, మొరం క్వారీల నీటి సామర్థ్యం తెలియక గల్లంతై మృతి చెందుతున్న సందర్భాలున్నాయి. దీంతో కన్న వారికి కడుపుకోత మిగిలిస్తోంది.

ఇటీవల ఇద్దరు చిన్నారుల మృతి

పాఠశాలకు సెలువు ఉండడంతో ఇటీవల మావల మండల కేంద్రంలోని చెరువుకు ముగ్గురు స్నేహితులు కలిసి ఈతకు వెళ్లారు. అందులో ఇద్దరు స్నానం కోసమని చెరువులో దిగి గల్లంతై మృతి చెందారు. గతంలో ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ సమీపంలో క్వారీలో ఓ విద్యార్థి గల్లంతై మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు మండలంలో మరెన్నో ఉన్నాయి. పిల్లలను స్నానం కోసం బయటకు పంపకుండా శిక్షకుల ఆధ్వర్యంలో ఈత నేర్పించడం మంచిది.

వాగులకు వెళ్లకుండా చూడాలి



ఆదిలాబాద్ రూరల్ మండలంలో పలు ప్రాంతాలలో వాగులు ప్రవహిస్తున్నాయి. వేసవి కాలం వచ్చిందంటే చాలు పిల్లలు సరదా కోసం వాగులకు స్నానాలకు వెళ్తుంటారు. తల్లిదండ్రులు పిల్లలను వాగులకు వెళ్లకుండా చూసుకోవాలి. కొంత మంది పిల్లలు వాగులలో స్నానానికి వెళ్లి గల్లంతై మృతి చెందుతున్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలు ఏం చేస్తున్నారో దృష్టి సారించాలి. దీంతో ప్రాణ నష్టం జరగకుండా చూసుకునే అవకాశం ఉంటుంది.

– ముజాహిద్, ఎస్సై, ఆదిలాబాద్ రూరల్

గిరిజన గ్రామాల అభివృద్ధే లక్ష్యం

తలమడుగు: గిరిజన గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరంగా కృషి చేయడం జరుగుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం తలమడుగు మండలంలోని తొక్కిగుడ గ్రామంలో ఝరికస్ మోక్ష పెందూర్ పెర్సాపేన్ ఆలయాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్, మెట్టి కిరణ్ కుమార్, కేదారేశ్వర రెడ్డి, అబ్దుల్లా, ప్రకాష్, తిరుమాల్ గౌడ్ పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామంలోని ఊర పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బుధవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు బొట్టు పెట్టి మహిళలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహం కోసం రూ. 51 వేలను ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు బడాల శ్రీకాంత్ రెడ్డి, స్వామి, ప్రీతం రెడ్డి, గంగాధర్, శ్రీధర్ రెడ్డి, అల్లకొండ ప్రశాంత్ పాల్గొన్నారు.


పెర్సాపేన్ ఆలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

‘టీకాలు సద్వినియోగం చేసుకోవాలి’


టీకా వేస్తున్న పశువైద్యాధికారి


టీకా వేస్తున్న పశువైద్యాధికారి బాదావత్ కిషన్

ఇచ్చోడ: పశు పోషకులు ఉచిత గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి గోవింద్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 16 నుంచి మే 18 వరకు మండల వ్యాప్తంగా గాలికుంటు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈనెల 17న ముఖరా(బి), 18న ముఖరా(కె), 19 దేవుల్‌నాయక్‌తండా, 20న సాథ్ నంబర్, 21 కోకస్‌మన్నూర్, 22న అడేగామ(బి), 23న అడేగామ(కే), 24న గుబ్బ, తండా, 25న గుండివాగు, 26న బోరిగామ, 27న కామగిరి, 28న జామిడి, 29న గేర్జం, 30న జల్దా, మే 1న చించోలి, 2న దర్మంపూరి, 3న నవేగామ్, 4న దుబార్‌పేట్, 5న మాదాపూర్, పట్వారిగూడ, 6న మేడిగూడ, మాన్కపూర్, 7న సల్యాద్, 8న మల్యాల్, యాపల్‌గూడ, 9న గుండి, గుండివాగు, 10న నర్సాపూర్, 11న కేశవపట్నం, 12న గుండాల, 13న బావోజీపేట్, 14న సిరిచెల్మ, 15న తలమద్రి, 16న దాబా(బి), 17 దాబా(కే), 18న హీరపూర్ గ్రామాల్లో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు.

నేరడిగొండ: పాడి రైతులకు జీవనోపాధి కల్పించే పశువుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మండల పశువైద్యాధికారి రాథోడ్ జీవన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పశువైద్యాధికారి కార్యాలయంలో మాట్లాడారు. ఈనెల 16 నుంచి మే 17వరకు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పశుపోషకులు, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నార్నూర్: ప్రతీ రైతు పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి బాదావత్ కిషన్ అన్నారు. బుధవారం మండలంలోని జామ్డా గ్రామంలో రాయి సెంటర్ జిల్లా సార్‌మెడి మెస్రం దుర్గు పటేల్‌తో కలిసి గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 16 నుంచి మే 17 వరకు గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువైద్యాధికారి వంశీకిరణ్, సిబ్బంది పాల్గొన్నా రు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

ఆదిలాబాద్‌రూరల్: విద్యార్థులు, ఉపాధ్యాయులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మండలంలోని మామిడిగూడ ఆశ్రమ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రొడ్డ శైలజ అన్నారు. బుధవారం కాంప్లెక్స్ పరిధిలోని టీడబ్ల్యూపీఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మామిడిగూడ ఆశ్రమ పాఠశాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల వార్షిక పరీక్షలకు సంబంధించిన వివరాలు, ఆధార్‌కార్డు అప్‌డేట్ వివరాలను రికార్డులో పొందుపర్చాలని సూచించారు. సమావేశంలో ఎస్‌సీఆర్‌పీ మధుసూదన్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కాంగ్రెస్ నాయకుల నిరసన

బేల: సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ చార్జ్‌షీట్ దాఖలు వెనుక కేంద్ర ప్రభుత్వం కుట్ర ఉందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌రెడ్డి, ఫైజుల్లాఖాన్‌లు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకులను ఏ1, ఏ2గా చార్జిషీట్‌లో పొందుపర్చి నిందితులుగా జాబితా విడుదల చేయడం కేంద్ర ప్రభుత్వం కుట్రేనని ఆరోపించారు. కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సవాపురే విలాస్, నాక్లే రాందాస్, వాంఖడే వామన్, మడావి చంద్రకాంత్, గావుండే ఘణశ్యాం, బొక్రే శంకర్, మోబీన్, గోడే అవినాష్, కరీం పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జీవో 65 రద్దు చేయాలి

ఉట్నూర్‌రూరల్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆయుష్ విభాగంలో విధులు నిర్వహించే ఫార్మసిస్ట్‌లను తొలగించే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 65ను వెంటనే రద్దు చేయాలని ఆయుష్ ఫార్మాసిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు అశోక్, షకీర్, రవీందర్, రమణ, విజయ్‌లు అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఎమ్మెల్యే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

ఎమ్మెల్సీ కవిత నివాసానికి పీఠాధిపతి


ఎమ్మెల్సీ కవిత ఇంట్లో చంద్రశేఖర్ మహరాజ్

నేరడిగొండ: హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసానికి బంజారా కాశీ (పౌరదేవి) పీఠాధిపతి సంత్ శ్రీ రామారావు మహరాజ్ మనవడు శ్రీ చంద్రశేఖర్ మహరాజ్ బుధవారం చేరుకున్నారు. ఆయనను బంజారా సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌లు స్వాగతం పలికారు. ఆయనతో ఆధ్యాత్మిక విషయాలపై చర్చించారు.

వసతిగృహాలను సందర్శించిన విశారదన్ మహరాజ్


గద్దిని తొలగిస్తున్న విశారదన్ మహరాజ్

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ వసతిగృహాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ బుధవారం రాత్రి సందర్శించారు. లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రలో భాగంగా ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహ పరిసరాలను శుభ్రంగా ఉంచకపోతే నిరసన చేపడతామన్నారు. నాయకులు అన్నెల లక్ష్మణ్, అగ్గిమల్ల గణేష్, పవన్ శ్రీనివాస్, నవీన్, శేఖర్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు నిర్మూలనకు కృషి

నార్నూర్: కుష్ఠు నిర్ధారణ పరీక్షలను పీహెచ్‌సీల వారీగా వైద్య శిబిరాలు నిర్వహించి వేగవంతం చేస్తున్నట్లు జిల్లా కుష్ఠు నిర్ధారణ అధికారి సాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన నిర్ధారణ పరీక్షలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీల పరిధిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సైద్‌పూర్, ఝరి, గాదిగూడ, నార్నూర్, హస్నాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుష్ఠు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్, సిబ్బంది పాల్గొన్నారు.


పర్యవేక్షిస్తున్న వైద్యాధికారి సాగర్

రజతోత్సవ సభ విజయవంతం చేయండి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు: వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే బీఆర్‌ఎస్ 25వ రాజతోత్సవ సభను విజయవంతం చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం ఝరి గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కరువు, కాటకాలు వచ్చాయన్నారు. రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేశ్, ఝరి సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ కుమార్,అబ్దులా, సుదర్శన్ రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జనక్ పటేల్, నర్సింలు పాల్గొన్నారు.

పేదలకే ఇందిరమ్మ ఇళ్లు


మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రశేఖర్

తలమడుగు: ఇల్లులేని పేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అర్హులైన నిరుపేద కుటుంబాన్ని ఎంపిక చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. మండలంలో మొదటి విడత రెండో విడత కలిపి 465 ఇళ్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందన్నారు. కార్యక్రమంలోఎంపీవో వినోద్ ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

‘ఎమ్మెల్యేపై రాజద్రోహం కేసు పెట్టాలి’



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ శ్రేణులు

కైలాస్‌నగర్: ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కూలుస్తామన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీతో వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ అండ చూసుకునే ప్రభాకర్ రెడ్డి అహంకార పూరితంగా రెచ్చిపోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్నందుకు కూలుస్తారా? సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకూ కూలుస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, నగేశ్, శ్రీలేఖ, షకీల్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


మాట్లాడుతున్న దుంపల రంజిత్‌కుమార్

ఉట్నూర్‌రూరల్: మంచిర్యాల జిల్లాలోని అనంత సాల్యూషన్, విద్యాంజలి సంస్థల ద్వారా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో విధులు నిర్వహించే ఉద్యోగుల పెండింగ్ జీతాలు చెల్లించాలని సీఐటీయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శిం దుంపల రంజిత్‌కుమార్ అన్నారు. బుధవారం ఐటీడీఏ కార్యాయంలో ఐటీడీఏ డీడీని కలిసి వినతిపత్రం అందచేశారు. అనంత సొల్యూషన్, విద్యాంజ లి సంస్థల ద్వారా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ కార్యాలయ సబార్డినేటర్, వాచ్‌మెన్, అటెండర్, స్వీపర్, ఇంగ్లీశ్ టీచర్, కంప్యూటర్ ఆపరేటర్, యోగ ఇతర ఇతర పనులకు సుమారు 40 మందిని రిక్రూట్ చేసుకున్నారన్నారు. ప్రతీనెల రూ. 15 నుంచి రూ. 18 వేల రూపాయల వరకు వేత నం, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తామని ఆర్డర్ కాపీలు అందచేశారు. విధుల్లో చేరి 8, 9 నెలల గడిచినా వేతనాలు చెల్లించడం లేదన్నారు. వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఉద్యోగులు స్వాతి, సాయిరాణి, సువర్ణ, శ్యామల, కమల, రాజేశ్వరి, కల్పన, రజిత, ప్రవంతి, దివ్యశ్రీ, శుభ స్వరూప పాల్గొన్నారు.

‘ఎమ్మెల్యేల ఆలోచన విధానాల్లో మార్పు రావాలి’


పార్టీలోకి ఆహ్వానిస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: అభివృద్ధిపై ఎంపీ, ఎమ్మెల్యేల ఆలోచన విధానాల్లో మార్పు రావాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల గ్రాఫ్ తగ్గుతుందని మోసపూరిత వాగ్దానాలే తప్పా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. మరోసారి కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై వ్యవహరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేల తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కేంద్రం పరిధిలో ఉన్న సీసీఐ పరిశ్రమ, ఎయిర్‌పోర్టు, ఆర్మూర్ రైల్వే లైన్ అంశాలపై కేంద్రంపై ఒత్తిడి తేవడంలో ఎంపీ, ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అజయ్, ధమ్మపాల్, ఇజ్జగిరి అశోక్, విఠల్, భగత్, నరేశ్, శరత్ పాల్గొన్నారు.



పట్టు తప్పితే ప్రమాదమే..

రోడ్డు నిబంధనలను పాటించాలంటూ రవాణశాఖ అధికారులు పదేపదే హెచ్చరిస్తున్న, పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేస్తున్న కొంతమంది వాహనదారుల్లో మార్పు రావడం లేదు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో ప్రజలను పరిమితికి మించి తరలిస్తున్నారు. నేరడిగొండ మండలం వాంకిడి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కన్పించిన ఈ దృశ్యం ప్రమాద తీవ్రతకు అద్దం పడుతుంది.

– సాక్షి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

క్లుప్తంగా

నాణ్యత ప్రమాణాలు పాటించాలి


ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మణ్

ఇచ్చోడ: ఉపాధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలంలో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు, సిబ్బందితో మాట్లాడారు. పనుల్లో వేగం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కూలీల హాజరు శాతం పెంచే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

15 క్వింటాళ్ల జొన్నలు కొనుగోలు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న సంతోష్‌రెడ్డి

తాంసి: ఎకరానికి 15 క్వింటాళ్ల జొన్నలు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి తహసీల్దార్‌కు లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల జొన్నపంట దిగుబడి వస్తుంటే ప్రభుత్వం 8.65 క్వింటాళ్లను మాత్రమే కొనడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులకు ఇబ్బంది లేకుండా వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు విలాస్, కిషన్, రవి, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభ విజయవంతం చేయండి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద ఈనెల 20న నిర్వహించే సంస్మరణ దినోత్సవానికి ఉమ్మడి జిల్లా నుంచి ఆదివాసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని అమరుల ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు తొడసం నాగోరావ్ అన్నారు. బుధవారం మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం, మెస్రం దుర్గు, మెస్రం చిన్ను, దేవ్‌షావ్, పుర్కా చిత్రు, కొరెంగా సుంకట్‌రావ్, మెస్రం నాగ్‌నాథ్, మడావి ఇంద్రు, చహకటి నాగోరావ్ పాల్గొన్నారు.

‘ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి’


వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ సభ్యులు

ఆదిలాబాద్: అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం అవుట్ సోర్సింగ్ జిల్లా జేఏసీ సభ్యులు వినతిపత్రం ఎమ్మెల్యేకు అందించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు తీరలేదన్నారు. ఉద్యోగులకు ఔట్‌సోర్సింగ్ విధానం రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీను, స్వామి, రాకేశ్, సంతోష్, విజయ్ కుమార్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు అద్దె గదులకు వేలం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ అద్దె గదులకు ఈనెల 17న వేలం పాటలు నిర్వహించనున్నట్లు పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న ఎస్టీలు మాత్రమే అర్హులన్నారు. మధ్యాహ్నం 2 గంటలలోపు రూ. 75 వేల డీడీ పంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

నేడు భూభారతిపై అవగాహన సదస్సు

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు భీంపూర్ తహసీల్దార్ నలంద ప్రియ తెలిపారు. ఉదయం 9 గంటలకు మార్కెట్ ఏరియాలో నిర్వహించే సదస్సుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు అవగాహన సదస్సుకు హాజరు కావాలని కోరారు.